01ATP13F_01ATP13F.qxd 13-10-2025 PM 10:51 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు : 04


# తాడిపత్రిలో టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం





సమావేశంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

-వేలాది మంది తరలివచ్చిన టిడిపి నేతలు, కార్యకర్తలు
- మీరే నా దేవుళ్ళు...పిలిస్తే 5 నిమిషాల్లో వేలమంది వస్తారు
-ఎన్నికలు రానున్నాయి ప్రజల్లో తిరగండి...ప్రజలను పలకరించండి
-సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని మున్సిపల్ ఛైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా జె.సి నివాసం నుండి నాయకులు, కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లలో పసుపు జెండాలు కట్టుకొని భారీ ర్యాలీతో పద్మావతి ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి టిడిపి కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితులు సరిగా లేవన్నారు. నా ధైర్యం మీరే.. మీ నుంచే వచ్చిందన్నారు. నాకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే దేవుళ్ళు అన్నారు. మీరు లేనిదే నేను లేనన్నారు. కేవలం 5 నిమిషాల్లో నేను పిలిస్తే నా ఇంటికి వేలాదిమంది వస్తారని ఏ రాజకీయ నాయకులకు ఇంత ఆదరణ లేదన్నారు. మమ్మల్ని నమ్మిన వారి కోసం ప్రాణాలైనా ఇస్తామన్నారు.

**ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి కష్టపడే వ్యక్తి :**

యాడికి, రాయలచెరువు ప్రాంతాల కాలువలను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సొంత ఖర్చుతో శుభ్రం చేసి నీరు ఇవ్వడం జరిగిందన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీని నేను అభివృద్ధి చేస్తే నా కొడుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని కష్టపడుతున్నారన్నారు.

**టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ చేయాలన్నదే నా తపన :**

తాడిపత్రిని టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా చేయాలన్నదే నా తపనని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఫిబ్రవరి, మార్చి నెలలకు అడుగులు పడతాయన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీకి ఎన్నో అవార్డులు రివార్డులు సైతం రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని బెస్ట్ మున్సిపాలిటీ అవార్డు సైతం సొంతం చేసుకోవడం జరిగిందన్నారు.

**త్వరలో ఎన్నికలు వస్తున్నాయి ప్రజల్లో తిరగండి :**

త్వరలో ఎన్నికలు వస్తున్నాయని నేను చెబితే సీట్లిచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెవెళుతూ ప్రజల్లో పేర్లు వినపడేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. దయచేసి పబ్లిక్ లో తిరగాలని పలకరిస్తేనే గుర్తుంటామన్నారు.

**కాకర్ల బ్రదర్స్‌ను టిడిపి నుండి సస్పెండ్ :**

తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో కాకర్ల బ్రదర్స్ క్రమ శిక్షణ ఉల్లంఘనకు పాల్పడుతూ వర్గ, గ్రూపు, కుల రాజకీయాలు ప్రోత్సాహిస్తున్నారని, అలాగే కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో సన్నిత, అంతర్గత వ్యాపారులు చేస్తూ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా వ్యవహరించడం, పార్టీకి, పార్టీ క్యాడర్‌కి నష్టపరిచే చర్యలు చేస్తున్న కాకర్ల సోదరులు కాకర్ల రంగనాథ్, జగన్నాథ్, రంగనాయకులను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం చేశారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలు కార్యకలాపాల్లో ఎక్కడ కూడా పాల్గొనకూడదని ఈ సమావేశంలో కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన టీచర్లపై చర్యలు ఏవి?

- జూలైలో విచారణకు ఆదేశించిన డీఈఓ ఇప్పటికీ విచారణ నివేదికలు అందజేయని విచారణ అధికారులు
- నివేదికలు తెప్పించుకోవడంలో విద్యాశాఖ నిర్లక్ష్యం




**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన టీచర్లపై చర్యలు తీసుకోవలసిన బాధ్యత విద్యాశాఖదే. కానీ నాలుగు నెలల క్రితమే విచారణకు ఆదేశించారు. కానీ ఇంతవరకు విచారణ నివేదిక తెప్పించుకోకపోవడం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జూన్ లో టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ బదిలీల్లో పదుల సంఖ్యలోని టీచర్లు స్పౌజ్ దుర్వినియోగం, అదనంగా ఓల్డ్ స్టేషన్ పాయింట్లు వేసుకోవడం, బోగస్ సర్టిఫికెట్లతో అక్రమాలకు పాల్పడటంతో అప్పట్లోనే వార్త దినపత్రికల్లో ఆధారాలతో సహా వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి.

ఇందుకు ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈవో కూడా చర్యలు తీసుకోవడానికి ముందడుగు వేశారు. అందులో భాగంగా సోమందేపల్లి జెడ్పీ హెచ్‌ఎస్లో పనిచేస్తున్న టీచర్ విశ్వనాథ్ భార్య స్కూల్ అసిస్టెంట్ పి. ఉషారాణి బదిలీల్లో స్పౌజ్ ను వినియోగించి తనకల్లుకు బదిలీ అయ్యారు. దీనిపై ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పామిడికి బదిలీ అయిన టీచర్ భాస్కర్ చంద్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడంతో విచారణ చేసి నివేదిక అందజేయాలని ధర్మవరం డీవైఈవో అయిన శ్రీసత్యసాయి జిల్లా డీఈవో కిష్టప్పను ఆదేశిస్తూ డీఈవో ఎం.ప్రసాద్ బాబు జూలై 2న ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ధర్మవరం మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఎస్జీటీ మహిళ టీచర్ భర్త ఎస్జీటీ టీచర్ సుధాకర్ స్పౌజ్ ను వినియోగించి పామిడి మండలానికి బదిలీ అయ్యారు. దీనిపై గుత్తి డీవైఈవో మల్లారెడ్డితో విచారణ చేయించగా... నిజమేనని తెలడంతో ఆ టీచర్ పై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ప్రేమ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నార్పల మండలంలో పనిచేస్తున్న మహిళా టీచర్ భర్త నిమ్మల శ్రీనివాసులు స్పౌత్సు వినియోగించి బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పాముదుర్తి జెడ్పీహెచ్‌ఎస్ లో పనిచేస్తున్న టీచర్ వెంకటరమణ భార్య గణితం స్కూల్ అసిస్టెంట్ రమాదేవి స్పౌజ్ పాయింట్లు వినియోగించి బ్రహ్మ సముద్రం మండలం భైరవసముద్రం ఎంపీపీఎస్ కు పీఎస్ హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. అలాగే కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి భార్య లతాదేవి స్పౌజ్ పాయింట్లుతో అనంతపురం రూరల్ మండలం కెకె కాలనీ యూపీ స్కూల్కు బదిలీ అయ్యారు. ఈ ముగ్గురు టీచర్ల అక్రమాలపై విచారణ చేసి పది రోజుల్లో నివేదిక అందజేయాలని అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే అమరావురం మండలం వలస జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న చంద్రమోళి భార్య ఎస్జీటీ టీచర్ విజయ స్పౌజ్ పాయింట్లుతో రామగిరి మండలం కుంటిమిద్ది పాఠశాలకు బదిలీ అయ్యారు. అలాగే సోమందేపల్లి మండలం చల్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్ లో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య ఎస్జీటీ టీచర్ వి.రాధ స్పౌజ్ వినియోగించి గోరంట్ల మండలంలోని మల్లపల్లి ఎంపీపీఎస్ కు బదిలీ అయ్యారు. అలాగే కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న ఓ ఎంఈవో భర్త స్కూల్ అసిస్టెంట్ సుధాకర్ స్పౌజ్ పాయింట్లు ద్వారా ధర్మవరం మండలం చిగిచెర్ల జెడ్పీహెచ్‌ఎస్ లో పనిచేస్తూ పోతుకుంటకు బదిలీ అయ్యారు. అలాగే చిలమత్తూరు మండలం + సోమగట్ట జెడ్పీహెచ్‌ఎస్ లో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య సునంద స్పౌజ్ పాయింట్లుతో గోరంట్ల మండలం పాలసముద్రం ఎంపీపీఎస్ కు బదిలీ అయ్యారు. అలాగే ధర్మవరంలో పనిచేస్తున్న ఓ టీచర్ భార్య ఎస్జీటీ టీచర్ స్పౌజ్ పాయింట్లతో సికెపల్లి ఎంపీపీఎస్ కు బదిలీ అయ్యారు. అలాగే అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న ఓ మహిళా టీచర్ భర్త పవన్ కుమార్ స్పౌజ్ పాయింట్లతో ధర్మవరం మండలం నాగలాపురం ఎంపీపీఎస్ కు బదిలీ అయ్యారు. ఇలా ఈ టీచర్లు బదిలీల్లో అక్రమాలకు పాల్పడినట్లు అధికారుల దృష్టికి రావడంతో డీవోవైఈవో ఆయా మండల ఎంఈవోలతో విచారణకు ఆదేశించారు. కానీ విచారణకు ఆదేశించి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందజేయకపోవడం విచారణ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అంతేకాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా విచారణ నివేదికలను తెప్పించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి విచారణ అధికారులతో వెంటనే నివేదికలు తెప్పించుకొని వాటి ఆధారంగా చర్యలు తీసుకోవాలని బాధిత టీచర్లు కోరుతున్నారు. ఆలస్యమైన మాట వాస్తవమే: డీఈఓ. ఎం. ప్రసాద్ బాబు బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన టీచర్లపై జూలైలో విచారణకు ఆదేశించాము. అయితే డీఎస్సీ ప్రక్రియ ప్రారంభం కావడం వలన వారి పైన చర్యలు తీసుకోవడం ఆలస్యమైంది. విచారణ నివేదికలు వచ్చాయా? లేదా? అని తెలుసుకొని, ఒకవేళ రాకపోతే వెంటనే తెప్పించుకొని వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటాము.

# నిప్పు వెనుక నిజం..!

- పేలనీ చూద్దామన్నట్లు అధికారుల తీరు
- అధిక ధరలతో దగాకు గురవుతున్న జనం
- మతాబుల వెనుక మతలబు





యాడికిలో ఏటా ప్రమాణాలకు తిలోదకాలు

**తాడిపత్రి, అక్టోబరు 13, ప్రభాతవార్త**

జిల్లాలో బాణాసంచా వ్యాపారుల అక్రమ నిల్వలు, అనధికారిక విక్రయాలు, అధిక ధరలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దీపావళి సందర్భంగా నాలుగు రోజుల పాటు మాత్రమే బాణాసంచా అమ్ముకొని మిగిలిన సరకును హోల్‌సేల్ దుకాణాలకు అప్పగించాలనే ఆంక్షలు ఉన్నా వ్యాపారులు అవేవీ పట్టించుకోవడం లేదు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించడంతో ఏడుగురు మృతి చెందిన క్రమంలో బాణాసంచా విక్రయాల వద్ద నిబంధనలు తప్పనిసరి చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీపావళి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు బాణాసంచా అక్రమ నిల్వలపైనా, ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్న అధిక ధరలపైనా దృష్టి సారిస్తే మేలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ మూడు ప్రభుత్వ శాఖల అధికారులు ఎక్కడా అక్రమ నిల్వలపైనా, విక్రయాలపైనా దృష్టి సారించిన దాఖలాలు లేవనే వాదనలు ఉన్నాయి. పేలనీలే చూద్దాం అన్నట్లుగా అధికారులు



పక్క దుకాణంలో ప్రమాదం జరిగితే ఒక్క దుకాణం మిగలదు

ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యాపారస్తులు హైదరాబాద్, ప్రొద్దుటూరుల్లో హోల్‌సేల్ దుకాణాల నుంచి బాణాసంచా తెప్పించుకొని విక్రయిస్తుంటారు. దీపావళి ముగిసిన తర్వాత మిగిలిన సరకును అక్రమంగా నిల్వ ఉంచుకొని ఏడాది పొడవునా వివాహాలు, ఉత్సవాలకు, వేడుకలకు విక్రయిస్తున్నారంటే అక్రమ నిల్వలపై అధికారుల పర్యవేక్షణ ఓ లోపాల పుట్టలా మారిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**సమన్వయలోపమే అక్రమాలకు ఊపిరి**

అక్రమ నిల్వలు, అధిక ధరలు వంటి నిబంధనల అమలులో సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం అక్రమాలకు ఊపిరి పోస్తోంది. విక్రయదారులు అనధికారికంగా బాణాసంచా నిల్వలు ఉంచుతున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఎక్కడైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే ఆఘమేఘాల మీద తనిఖీలు చేసే అధికారులు నిరంతర పర్యవేక్షణకు నీళ్లు వదులుతున్నారు. ఎక్కడ గోదాములున్నాయో..ఎంత సరుకు నిల్వ ఉంచారో..తీసుకున్న అనుమతికి విక్రయిస్తున్న బాణాసంచాకు ఎంత వ్యత్యాసం ఉందో అనే విషయాలపై తనిఖీలే జరగడం లేదు. అనధికారిక అమ్మకాలకు తావివ్వద్దని ఉన్నతాధికారులు చెబుతున్నా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న చిన్న దుకాణాల్లో కూడా విక్రయిస్తుండటం పరిపాటిగా మారింది. విక్రయదారులకు అనుమతులిచ్చేసి ప్రజల భద్రత పట్ల, అధిక ధరల పట్ల ఏమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న కొందరు అధికారులు..అనుమతి దారులు ఫిర్యాదు చేసిన అనధికార విక్రయాలపైన మాత్రమే దాడులు చేసి మీరు చెప్పిన వారిని కట్టడి చేశాం..మాకేమిస్తారంటూ చేయి చాపుతున్నారని అనుమతి దారులు వాపోతున్నారు.

**మతాబుల వెనుక మతలబు**

తమపై పర్యవేక్షణాధికారం ఉన్న ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సిబ్బంది, అధికారులే 20 శాతం సరుకులు ఉచితంగా తీసుకొని పోవడం తమ హక్కుగా భావిస్తున్నారని, అనుమతులు పొందే సందర్భంలోనూ చేతి చమురు వదిలించుకోవాల్సి వస్తోందని కొందరు విక్రయదారులు వాపోతున్నారు. బాణాసంచా దుకాణాలపై పర్యవేక్షణాధికారమున్న ప్రభుత్వ శాఖల్లో ఒక శాఖకు సంబంధించిన సిబ్బంది అయితే తమ పై అధికారికి, ఆ పై అధికారికి, తమ శాఖపై నిత్యం అజమాయిషీ చెలాయించే మరో శాఖకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పి మరో 10 శాతం బాణాసంచా ఫ్రీగా పట్టుకుపోతున్నారనే ఆరోపణలు విక్రయదారుల నుంచి తరచూ వినిపిస్తున్నాయి. ఇక మరో శాఖకు సంబంధించిన గ్రామ స్థాయి సిబ్బంది నుంచి మండల స్థాయి సిబ్బంది వరకు బాణాసంచా కానీ, అమ్యామ్యా రూపంలో గాని, ఫ్యామిలీ ప్యాక్‌లు గాని సమర్పించుకోవాల్సి వస్తోందనే విమర్శలు కూడా విక్రయదారుల నుంచి లేకపోలేదు. ఇటీవల కొందరు పత్రికా ప్రతినిధుల చేయి కూడా తడపాల్సి వస్తోందని, ఇలా అనుమతులిచ్చినప్పుడు, విక్రయ సందర్భాల్లోనూ తాము కోల్పోయే ఉచితాల సొమ్మును ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసుకోవాల్సిందేనని విక్రయదారులు తమను తాము సమర్థించుకుంటున్నారు. దీపావళికి అటు ఇటు రెండు రోజులు మాత్రమే విక్రయించుకొని లాభాలు ఎలా గడించాలని విక్రయదారులు చెబుతున్నారు.

**నిప్పు వెనుక నిజం**

ధరల నియంత్రణపై అదుపు లేకపోవడంతో సామాన్యులు బాణాసంచా కొనలేని పరిస్థితి నెలకొంది. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు రూ. 4-5 వేలు ఖర్చు చేస్తే గాని దీపావళి వేడుకల్లో బాణాసంచా కాల్చలేని దుస్థితి నెలకొంది. నేటి వరకు తాడిపత్రి నియోజకవర్గంలోని తాడిపత్రి పట్టణంలో 11, యాడికి మండలంలో 7, పెద్దపప్పూరులో ఒకటి చొప్పున అనుమతి గల దుకాణాలున్నాయి. 12 ప్యాక్ బాణాసంచా రూ. 200 లు ధర పలికితే దాని మీద ముద్రించిన ఎమ్మార్పీ ధర రూ. 1,000 లకు విక్రయిస్తున్నారు. ఒత్తి డమాకుల ప్యాక్ రూ. 20 లు పలికితే దాన్ని రూ. 110 లకు విక్రయిస్తున్నారు. ఇలా ఎమ్మార్పీ ధరలోనే 80 శాతం లాభం పొందుతూ జనం జేబులు కొల్లగొడుతున్నారు. దీపావళి సందర్భంగా చిన్న దుకాణాలు

రూ. 3 లక్షలు, పెద్ద దుకాణాలు రూ. 12 లక్షలు చొప్పున వ్యాపారం సాగిస్తున్నాయి. అంటే ఒక్కో దుకాణం సగటున రూ. 7 లక్షల నుంచి 8 లక్షల వరకు వ్యాపారం సాగిస్తున్నాయి ఆ వంతున 19 దుకాణాలు దాదాపు రూ. 1.42 కోట్ల వ్యాపారం చేస్తున్నాయి. ఇందులో 80 శాతం లాభం అంటే రూ. 1 కోటికి పైగా ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. బాణాసంచా శబ్ధంలో దాగున్న ఈ నిశ్శబ్ద కోణం రూపుమారితే తప్ప బాణాసంచా సామాన్యుల మోములో వెలుగులు నింపదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. పర్యవేక్షణ పట్టించుకోని యంత్రాంగం..ధరలు తగ్గించేదిలేదని విక్రయదారులు ఎన్నుకున్న దారి సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిల్వలు, అభద్రత, అధిక ధరలపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనం అభిప్రాయపడుతున్నారు.

# ఫిర్యాదులు పునరావృతం కారాదు

**జిల్లా ఎస్పీ ఎస్ .సతీష్ కుమార్**

**పుట్టపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**




ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులు పునరావతం కాకుండా , సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్)" కార్యక్రమం జిల్లా ఎస్పీఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 75, అర్జీలను స్వీకరించారు. ఎస్పీ అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, , ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలను విని సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. బాధితుల యొక్క సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతే ప్రామాణికంగా అర్జీలు పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా , అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**

నాణ్యతే ప్రామాణికంగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరైన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన ప్రజల నుండి మొత్తం 237 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ బదిలీ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 13 ప్రభాతవార్త**



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, అనంతపురం డివిజనల్ ఫారెస్ట్ గురు ప్రభాకర్, స్పెషల్, డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ శివశంకర్, ఫారెస్ట్ రేంజ్ అధికారి సీతాపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కళ్యాణ్ దుర్గం విభాగం దీపా ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలన్నారు. అంతకుముందు సామాజిక వన విభాగం అటవీ శాఖ కు సంబంధించి ప్రత్యేక సమావేశంనిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం కింద జిల్లాలో ఆయా శాఖల పరిధిలో 2 నుంచి 3 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఒక శాఖకు 3 నుంచి 5 వేలు మొక్కలు నాటే లక్ష్యం ఇచ్చి వాటిని పూర్తి చేయాలని, సామాజిక వన విభాగం అటవీ శాఖ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. గ్రీనరీ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.పీఎం సూర్య ఘర్ పథకం కింద మున్సిపాలిటీలు, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వనం మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సామాజిక వన విభాగం ద్వారా ఆయా నర్సీలలో ప్రజలకు విరివిగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు తమకు కావలసిన మొక్కలను పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో 24 25 సంవత్సరంలో సామాజిక వన విభాగం ద్వారా ఇప్పటివరకు 13 నర్సరీలలో దాదాపుగా 26 లక్షల మొక్కలను పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో 5 లక్షల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారని ఇంకనూ 21 లక్షల దాకా వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సీతాఫలం, ఉసిరి, జామ ,నీలగిరి, సుంకేసరి, సీమ తంగేడు తదితర 15 రకాల మొక్కలు నర్సరీలలో ఉన్నట్లు తెలిపారు. మొక్కల పెంపకంలో భాగంగా విద్యాశాఖ పరిధిలో ఉన్న పాఠశాలలు కళాశాలల్లో, డి ఆర్ డి ఎ ద్వారా గ్రామాలలో మహిళ స్వయం సహాయక బృందాలతో మొక్కలు నాటించాలని, సహకార శాఖ ద్వారా గ్రామస్థాయిలో ప్యాక్స్ పరిధిలో అలాగే జిల్లా పంచాయతీ శాఖ, డ్వామా, పరిశ్రమలు , రవాణా శాఖ, మునిసిపల్ మరియు మండల పరిధిలో మొక్కలను నాటి వాటి సంరక్షణకు సమన్వయ సహకారాలతో ప్రజలను, స్వచ్ఛంద సేవా సంస్థలను, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి కౌంటర్లను ఆలస్యం చేయకుండా దాఖలు చేయాలని, ప్రాపర్ గా అఫడవిట్ చదివి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. కంటెంప్ట్ కేసులకు సంబంధించిన కౌంటర్లు కూడా సమయానికి దాఖలు చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలదగ్గరకుతీసుకువెళ్లాలని, ఇందులో అలస్వతం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## కర్ణాటక వాసి దారుణ హత్య

**హిందూపురం అక్టోబర్ 13 ప్రభాతవార్త**



హత్యకు గురైన పవన్

కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరుకు చెందిన పవన్ 25 అనే యువకుడు సంతేబిదనూరు గ్రామ పొలాల్లో దారుణ హత్యకు గురయ్యాడు. తన స్వగ్రామం నుంచి హిందూపురం మండలం రాచపల్లి గ్రామంలో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అదేవిధంగా కత్తులు బీరు బాటిల్స్ లతో పొడిచి అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల కారణాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది.

## కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 14మంది నూతన ఉపాధ్యాయులు చేరిక

**స్వాగతం పలికిన పాఠశాల హెచ్.ఎం గంధం శ్రీనివాసులు**



కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్తగా చేరిన అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 ప్రభాతవార్త**

2025 డీఎస్సీ లో ఉద్యోగం సాధించిన 14 మంది ఉపాధ్యాయులు సోమవారం కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు కలిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో సతమతమవుతుండగా ప్రధానోపాధ్యాయులు గంధంశ్రీనివాసులు చొరవతో 14మంది కొత్త డీయస్సి ఉపాధ్యాయులను తీసుకురావడంలో సఫలం పొందారు. 2025 డీఎస్సీలో సెలెక్ట్ అయి వచ్చిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రివిక్రమ రావు ,గోవింద్ రాజులు ,చిత్తయ్య ,రాఘవేంద్ర ,ప్రసాద్ ,హరి పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన గోల్డెన్ బెల్స్ విద్యార్థులు

**విజేతలను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జీన్స్, అధ్యాపక బృందం**

**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 ప్రభాతవార్త**




చిత్రలేఖనం పోటీలలో విజేతలను అభినందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనాడు నిర్వహించిన ప్రతిభ పాటవ పోటీల్లో 7,8,9,10వ తరగతి విద్యార్థులకు నచ్చిన పండుగలపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో 140 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 8 వ తరగతి కు చెందిన సన మొదటి బహుమతి సాధించగా , 9 వ తరగతి కి చెందిన అర్షియ రోషిని రెండవ బహుమతి సాధించగా, 9 వ తరగతి కి చెందిన దీక్షిత మూడవ బహుమతి సాధించారు. చిత్రలేఖనం విజేతలను పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ జిన్స్ సర్టిఫికెట్లులు, బహుమతులతోనూ సత్కరించారు ఈ కార్యక్రమంలో రూపేష్, సురేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**డి.హిరెహాళ్ అక్టోబరు 13 ప్రభాతవార్త**



మృతి చెందిన మహమ్మద్ షహ్జాద్ (43)

డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం చెక్ పోస్ట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్షహ్జాద (43) సోమవారం మృతి చెందినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మృతుడు లారీ డ్రైవర్ గా జీవనం సాగించేవాడని గత నాలుగు రోజుల క్రితం విధి నిర్వహణలో భాగంగా చెక్ పోస్ట్ సమీపంలో లారీ ఆపి టీ తాగేందుకు రోడ్డు దాటుతుండగా ఘటన చోటు చేసుకుందని ఎస్ఐ చెప్పారు. బళ్లారి వైపు నుండి డి. హిరెహాళ్ వైపు వస్తున్న కే ఏ 34 ఇ డబ్ల్యూ 2958 మోటారుసైకిల్ వాహనదారుడు ఢీకొట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ ప్రమాదంలో బలమైన గాయాలు కావడంతో హుటాహుటిన చికిత్స కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని విక్టోరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు సమాచారం అందించారని మృతుడి సోదరుడు మహమ్మద్ మెహతాబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై చెప్పారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఇఓ

**బెలుగుప్ప, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



గుత్తి డిప్యూటీ డి.ఇ.ఓ పాటిల్ మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల హాజరు ను పరిశీలించారు. అదేవిధంగా పాటిల్ మల్లారెడ్డి సహాయ, సహకార పర్యవేక్షణలో దాతల సహకారంతో రూ. 2.50లక్షలు విలువగల 50 డెస్కులు విరు బ్యాక్ అనిమల్ హెల్త్ ఇండియా వారి సహకారం, లక్ష రూపాయలు విలువతో ఆర్జి గుప్తా అసోసియేట్స్ చార్టెడ్ అకౌంట్ పూర్వ విద్యార్థి వారి సహకారంతో నిర్మిస్తున్న ముఖద్వారం ఇనుప గేటు నిర్మాణ పనులను, రూ. 3లక్షల వ్యయంతో ముఖద్వారం ఆర్చి నిర్మాణ పనులను పాటిల్ మల్లారెడ్డి గుత్తి డిప్యూటీ డి.ఇ.ఓ, హరికృష్ణ ఎంఈఓ2, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, స్కూల్ కమిటీ ఛైర్మన్ రుద్రన్న, ఉపాధ్యాయ బృందంతో కలిసి పర్యవేక్షించారు. తను చదువుకున్న బడి రుణం తీర్చుకోవాలని తపనతో తను చదువుకున్న స్కూలుకు దాతల సహకారంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి బడి రూపురేఖలను మార్పుకు శ్రీకారం చుడుతున్న మల్లారెడ్డికి, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు, కమిటీ ఛైర్మన్ రుద్రన్న, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



పాఠశాలను సందర్శిస్తున్న డిప్యూటీ డీఇఓ

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ధిచేకూరాలి



జీఎస్టీ అవగాహనపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, నాయకులు

**డి.హిరెహాళ్ అక్టోబరు 13 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్ తెలిపారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో ఆయన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, ఈవోపీఆర్డీ యోగానంద, పరిపాలనాధికారి బలరాంరావు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్మికు ల తో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఆవరణం నుండి సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ లో భాగంగా ర్యాలీ, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో ప్రతి ఏటా ఎంతోమంది ప్రజలకు లక్షల్లో ఆదా అవుతుందని ఎంపీడీవో చెప్పారు. ఈ విషయాన్ని అన్ని సామాజిక వర్గాలకు తెలియపరచాల్సి న బాధ్యత ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులపై ఉందని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని రకాల దుకాణాల యజమానులతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై సమావేశాలు నిర్వహించి అవగాహన పరచడం జరిగిందని వివిధ రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గిందని లబ్ధిదారులకు తగ్గిన ధరల ప్రకారమే విక్రయించాలని సూచనలు చేయడం జరిగిందని ఎంపీడీవో వివరించారు. మహిళా సంఘాల సభ్యులు, వివో ఏలు, సచివాలయాల సిబ్బంది తదితరులతో తగ్గిన జీఎస్టి అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచే విధానాలను తెలియజేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం దేవాదాయ భూములకు రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు పిర్యాదు



కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని సంతేకొండాపురం పంచాయతీలో గ్రామ కంఠం, దేవాదాయ ధర్మ దయా శాఖ భూములు ఆక్రమణలకు గురైన సమస్యను బ్రహ్మసముద్రం తహసీల్దార్ పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసిన స్థానిక సర్పంచ్ మల్లెల వనిత



ఎనిమిది నెలల ముందు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసిన దృశ్యం

మల్లికార్జున బ్రహ్మసముద్రం మండలం సంతేకొండాపురం పంచాయతీ పరిధిలోనీకోనాపురం సూ గేపల్లి, కొండాపురం గ్రామాలలో ప్రభుత్వం అధీనంలోని గ్రామ కంఠం, దేవాదాయ దర్మదాయ శాఖ స్మశాన వాటికల భూములుసుమారుగా 15 ఎకరాలు పైగా కొంత మంది భూస్వాములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. ఈ సమస్యపై బ్రహ్మసముద్రం మండల, తహసీల్దార్ సుమతికి గత రెవిన్యూ సధస్సు గ్రామ సభ లో స్థానిక సర్పంచ్ మల్లెల వనిత పిర్యాదు చేశారు. 8 నెలలు గడిచిన తహసీల్దార్ ఇంత వరకుస్పందించి సమస్యకు పరిష్కారము చూపక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అనేక మర్లు తహసీల్దార్ కార్యాలయానికి.వెళ్లి తహసీల్దార్ నుఅడిగిన ఏమాత్రం శ్రద్ధ వహించక సమస్యను పట్టించుకోలేదు. అందువల్ల తహసీల్దార్ వైకఖరి పై విచారణ జరిపించి చట్ట పరంగా తగు చర్యలు తీసుకొని ఆక్రమించుకొన్న ప్రభుత్వ భూములకు విముక్తి కల్పించాలని కోరుతూ అనంతపురం జిల్లా కలెక్టర్ కి పి జి ఆర్ ఎస్ లోసర్పంచ్ వనిత మల్లికార్జున పిర్యాదు చేసినట్టు తెలిపారు.

## బడుగు బలహీన వర్గాలకు వైద్య విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఘాటు విమర్శలు**




రచ్చబండ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య

**కుందుర్పి (కళ్యాణదుర్గం) అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండల కేంద్రంలో సోమవారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నేపథ్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని స్థానిక మండల కన్వీనర్ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య గారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలకు ఏర్పాటు



కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

చేసే విధంగా 60 శాతం పనులు పూర్తి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడమే లక్ష్యంగా పిపిపి విధానాన్ని తీసుకురావడం చాలా దారుణమని, దీని ద్వారా బడుగు బలహీన పేద విద్యార్థులు ఎంబీబీఎస్ఖిఖి చదువుకు దూరం చేయడానికి కూటమి ఎంబీబీఎస్ప్రభుత్వం కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటీకరణ చేయకుండా, ప్రభుత్వంమే కళాశాలలు నడిపితే పేదలందరూ చదువుకొని డాక్టర్లుగా సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాన్ని మార్చుకొని మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి గ్రామస్తులు, విద్యార్థులు, ప్రజలు, మహిళలు ఉత్సాహంగా సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది హనుమంత రెడ్డి స్థానిక సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, ఎంపీపీ కమల నాగరాజ, సర్పంచులు, జగన్, విజయ్ కుమార్, అత్తావుల్లా, ప్రభాకర్, గంగాధర్, అలాగే ఎంపీటీసీ సభ్యులు, డాక్టర్ ఈరన్న మాజీ సింగల్ విండో అధ్యక్షులు, వన్నూర్ రెడ్డి, మాజీ వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్, పాలక్షి, మాజీ మండల కన్వీనర్, సత్యనారాయణ శాస్త్రి, మాజీ జడ్పీటీసీ సభ్యులు, రాజ్ గోపాల్ పాల్గొన్నారు.

## రస్తా విషయంపై తహశీల్దారుకు వినతిపత్రం

**బెలుగుప్ప, అక్టోబర్ 13 ప్రభాతవార్త**



వినతిపత్రం అందజేస్తున్న ఆవులన్న గ్రామ ప్రజలు

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న గ్రామానికి చెందిన గ్రామస్తులు రోడ్డు రస్తా విషయంపై సోమవారం మండల తహశీల్దార్ అనిల్ కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవులన్న గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 103 పూర్వ కాలం నుంచి ఆవులన్న నుంచి కళ్యాణదుర్గంకు, గుండ్లపల్లికి, రాయదుర్గం నుంచి అనంతపురంకు వెళ్లే ఆర్టిసి బస్సులు ఈ రోడ్డు విషయంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డును ఆక్రమించుకుని 15రోజుల క్రితం ఆ గ్రామ ప్రజలు ఆ వ్యక్తికి చెప్పినా కూడా దౌర్జన్యంగా ఆక్రమించుకుని కంచె వేయడానికి కూడా సిద్దం చేస్తున్నాడని గ్రామ ప్రజలు తహశీల్దారు వద్ద మొర పెట్టుకున్నారు. అందులో భాగంగా 1.5 కిలోమీటర్లు దూరంలో ఉండే ఈ రస్తా విషయంలో 35 అడుగులు వెడల్పుగా ఉంటుంది. ఆ గ్రామ ప్రజలు తోట్లలోకి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందు కోసం గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, శ్రీనివాసులు, తిరుపాల్, గంగాధర, విశ్వనాథ, వెంకటేషులు, ఈరన్న, శ్రీరాములు, వేణుగోపాల్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల ముసుగులో కల్తీ మద్యం విక్రయాలు

**- పేదల ప్రాణాలు తీస్తున్న కల్తీ మద్యం - బెల్ట్ షాపులు అరికట్టకపోతే దాడులు చేస్తాం**

**- హెచ్చరించిన కళ్యాణదుర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య**





ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం, ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కల్తీ మద్యాన్ని, బెల్ట్ షాపులను అరికట్టాలని కళ్యాణదుర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులను ఆరికట్టకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై దాడులు చేస్తామని తలారి రంగయ్య హెచ్చరించారు వైస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కల్తీ మద్యం అరికట్టాలని, బెల్ట్ షాపులు లేకుండా చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నాచేపట్టారు. ఈసందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు సొంత డబ్బులు, సొంత నిధులు అని డబ్బా కొడతారు కానీ, నిజంగా పేదవాడి సొంత డబ్బులు మద్యం ద్వారా ఎమ్మెల్యేకు చేరుతొందని, ఇది నిజమా కాదా అని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్తున్న ఒక మద్యం బాటిల్ ధర ఎంత..? కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణి వైన్ షాపులలో బాటిల్ ధర ఎంత..? ఈ రెండిటికి కూడా తేడా తెలుసుకోవాలని ప్రజలను కోరారు. గతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు జగన్ ప్రభుత్వ హయాంలో స్ట్రిక్ట్ గా పని చేసినప్పుడు, ఇప్పుడు ఎందుకు వాళ్ళు పనిచేయలేక పోతున్నారని తలారి రంగయ్య ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ఎక్సైజ్ శాఖ అధికారులతో పని చేయించారని.. అప్పటి సెబ్ అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. నేడు ప్రతి గ్రామంలోను పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు ఉన్నాయని, వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారని అధికారులను ప్రశ్నిస్తే, చంద్రబాబు వద్దని చెబుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు మద్యం ద్వారా సంపద సృష్టిస్తున్నారని.. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు బెల్ట్ షాపులు పెడితే తాట తీస్తానని గొప్పలు చెప్పారని.. ఒక్కరి తాటైనా తీశారా అని ఎద్దేవా చేశారు మద్యపాన ప్రియుల నుంచి ఒక్కొక్క బాటిల్ పై 2030 రూపాయలు దాకా అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆక్రమ వసూలంతా ఎమ్మెల్యే జేబులోకి వెళ్తున్నాయని తలారి రంగయ్య అన్నారు అలా వసూలు చేయలేదని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలని, అన్ని బెల్ట్ షాపులు అరికట్టాలని డిమాండ్ చేశారు బార్ల మీద, బెల్ట్ షాపుల మీద, మద్యం బాటిల్స్ మీద సంపాదిస్తూ.. విగ్రహాల కోసం, దేవాలయాల కోసం రూ 10వేలు, రూ. 20వేలు చందోలు ఇచ్చానని పోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ సాయం రూ.20వేలు కౌలు రైతులకు వెంటనే జమ చేయాలి

**-తహశీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ధర్నా -ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నూతన కౌలు చట్టానికై డిమాండ్**



తహశీల్దార్ కార్యాలయంలో బైటాయించి ధర్నా నిర్వహిస్తున్న ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ పథకం క్రింద కౌలు రైతులందరికీ 20వేల రూపాయలు సాయం వెంటనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక గది ముందు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నూతన కౌలు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాత చట్టం దుర్మార్గమైనదని ఆ లోపాలను సవరిస్తామని తాము అధికారంలోకి రాగానే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని కూటమి పెద్దలు హామీ ఇచ్చారన్నారు. పాత చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తెస్తామని అసెంబ్లీలో వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. భూ యజమానితో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, తద్వారా పంట రుణాలు, పెట్టుబడి సాయం, పంటనష్ట పరిహారం, ఈ -క్రాప్ బుకింగ్, పంటల బీమా, పంట అమ్ముకోవడం కోసం అన్ని సౌకర్యాలు పొందేలా నూతన చట్టం తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కువభాగం పంటలను కౌలు రైతులే పండిస్తున్నారని వీరికి ప్రభుత్వ గుర్తింపు లేదన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన కౌలు రైతులు ధనికుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడి పంటలు పండిస్తున్నారని వీరికి సాయం అందించాల్సిన ప్రభుత్వం ఇవ్వకుండా కాలయాపన చేస్తోందన్నారు. పంటలు సాగు చేయకపోయినా భు యజమానులకు అన్నదాత సుఖీభవ సాయం ఇచ్చిన ప్రభుత్వం నిబంధనల పేరుతో పంటలు సాగుచేసే కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందకుండా చేస్తోందని వాపోయారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కింద కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని, ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి రైతు భార్యకు వితంతు పింఛన్, పిల్లల విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.జ్ఞానమూర్తి, కె.ఆంజినేయులు, కె.సిద్దప్ప, జి.శీనప్ప, కె.రవికుమార్, బి.వీరాంజినేయులు, బి.మురళి, రాజ్‌కుమార్, ఎర్రిస్వామి, గంగన్న, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## అగళి మండలానికి నూతనంగా 18 మంది ఉపాధ్యాయులు

**అగళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

ఇటీవల మెగా డిఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు అగళి మండలానికి కొత్తగా 18 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకున్నట్లు ఎంఈఓ కృష్ణమూర్తిరాజు, ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. ఈ 18 మంది స్కూల్ అసిస్టెంట్లుగా నియామకమయ్యారు. జడ్పిహెచ్ఎస్ మధూడికి 8 మంది, ఇనగలూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు నలుగురు, ఆర్జి పల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ముగ్గురు, అగళికి ఒకరు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఒకరు. మోడల్ స్కూల్‌కు సైన్స్ టీచర్‌గా ఒకరు మొత్తం 18 మంది నియమితులైనట్లు తెలిపారు.

## కంబదూరులో వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై రచ్చబండ



కార్యక్రమంలో మాట్లాడుతున్న తలారి రంగ

**కంబదూరు , అక్టోబర్ 13, ప్రభాతవార్త**

పేదలకు నాణ్యమైన వైద్య విద్యను అందించాలని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను నిర్మాణం చేపడితే సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ ఎంపీ కళ్యాణదుర్గం వైకాపా సమన్వయ కర్త తలారి రంగయ్య మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రవైటీకరణకు వ్యతిరేఖంగా సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నందు నిర్వహించిన కోటిసంతకాలసేకరణ ప్రజాఉద్యమం రచ్చబండ కార్యక్రమానికి తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రభుత్వం వైద్య కళాశాలలో చదువుకొని డాక్టర్లు కావడం సీఎం చంద్రబాబు కు ఇష్టం లేద అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ చరిత్రలో 17 మెడికల్ కళాశాలలను నిర్మించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు. అనంతరం తలారి రంగయ్య నాయకులు కార్యకర్తలతో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పత్రాలపై సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవమ్మ భీమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మ రాయుడు , మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, పట్టణ కన్వీనర్ వెంకటప్ప, వైస్ ఎంపీపీ సోమశేఖర్, సీనియర్ నాయకులు నీలి శంకరప్ప, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ ,మైనార్టీ నాయకులు రఫీ తదితర వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల పర్సెంటేజ్ వేయిస్తానంటూ ఓ వ్యక్తి బాధితులచే డబ్బులు డిమాండ్

**రామగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

రామగిరి మండలంలోగల వికలాంగులకు ఓ వ్యక్తిఫోన్ ద్వారా పర్సెంటేజ్ తక్కువగా ఉంది, ఎక్కువగా పర్సెంటేజ్ ఉండి పింఛన్ రావాలంటే తనకు డబ్బులు పంపాలని డిమాండ్ చేస్తూ బాధితులకు భయాందోళనకు గురిచేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 10 మందికిపైగా ఫోన్ చేసి నా పేరు శివ, కలెక్టర్ ఆఫీసులో పనిచేస్తున్నారు. నీకు పింఛన్ రావాలంటే డబ్బులు పంపాలని చెబుతున్నారని బాధితులు తెలిపారు. చెన్నేకొత్తపల్లిలో వికలాంగుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వెళ్లినప్పుడు మీ పర్సెంటేజ్ తగ్గించారని, పర్సెంటేజ్ ఎక్కువగా వేయాలంటే రూ. 25వేలు వేయాలంటూ డిమాండ్ చేశారు. 9440690029 నెంబర్‌కు ఫోన్‌పే చేయండి లేదంటే మీకు పింఛన్ రాదని బెదిరించారన్నారు. కొంతమందిని అయితే ఎంత వీలైతే అంత పంపండి మళ్లీ చూస్తామంటూ కూడా డిమాండ్ చేశారు. మరికొందరికి మీ పింఛన్ నెలకు రూ. 15వేలు వచ్చేలా చూస్తానని దానికి ఖర్చు ఎక్కువ అవుతుందని అయితే అది ఇప్పుడు కాదు మళ్లీ నెలలో చేస్తానని వారిని బురిడీకొట్టించే ప్రయత్నం చేశారు. అయితే ఒకరిద్దరు ఆయన మాయ మాటలు నమ్మి డబ్బులు ఫోన్ పే పంపినట్లు తెలిసింది. ఇతనికి ఫోన్ చేస్తే శివ ఏఎస్‌ఏ పిటిపి అని ట్రూ కాలర్‌లో వస్తోందని ఫోన్‌పే చేయాలంటే సాకే శివయ్య అని పేరు వస్తున్నట్లు బాధితులు తెలిపారు. ఇతని గురించి కలెక్టర్ ఆఫీసులో విచారించగా ఆ పేరుగల వ్యక్తి లేరని తెలిసింది. దీనిపై రామగిరి పోలీసులకు సమాచారం అందించారు. ఇలాంటి వ్యక్తిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోకపోతే చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉందని బాధితులు వాపోయారు.

## చల్లగాచూడమ్మా పెద్దమ్మతల్లీ.. అమ్మవారికి బోనాలు



ప్రత్యేక అలంకర ణలో పెద్దమ్మతల్లి



అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త

కోరిన కోర్కెలు తీర్చు కొంగు బంగారమైయిన పెద్దమ్మ తల్లీ ప్రజలందరిని చల్లగా చూడమ్మ అమ్మలగన్న అమ్మ పెద్దమ్మ తల్లీ అంటూ పెద్ద ఎత్తున పెద్దమ్మ తల్లీని దర్శించుకున్న భక్తులు,సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద కొలువు తీరిన పెద్దమ్మతల్లీకి 7వ వార్షిక మహోత్సవం సందర్బంగ ఆలయాన్ని వివిద రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి భోణాలు సమర్పించారు.భక్తి శ్రద్దలతో ఉరుముల వాయిద్యాలతో పోతలప్ప వేశదారు లతో నృత్యాలుచేసుకుంటూ ముందుగా గ్రామ పెద్దలైన తిరుమలరెడ్డి కుటుంబీకులు సూర్యనారాయణరెడ్డి వారి ఇంటి నుండి మెదట బోణం సమర్పించారు. అనంతరం గ్రామస్థులు బోణాలు సమర్పించి ముక్కలుతీర్చు కున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారికి కానుకలు, ముడుపులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంచన సంఘటనలు జరగకుండ అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్ల పర్యంక్షణలో సిఐ పుల్లయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఐటిఐలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో అనంతపురం జిల్లాలో మిగిలిన సీట్లకు 5వ విడత అడ్మిషన్లకు గడువు పొడిగించడమైంది. ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబర్ 16లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ అనంతపురం ప్రిన్సిపాల్/కన్వీనర్ రాయపరెడ్డి ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు అనంతరం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఈనెల 16లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలని అలా వెరిఫికేషన్ చేయించుకున్న దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్లకు అర్హత పొందుతాయన్నా రు. కౌన్సిలింగ్ 17న నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత వెబ్‌సైట్‌లో చేయాలన్నారు.

## విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత మీదే..!

### - నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



నూతన ఉపాధ్యాయులకు స్వీట్లను తినిపిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

విద్యార్థిని, విద్యార్థులకు మంచిగా బోధించి ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత మీదేనని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్సీ నిర్వహించి అందులో ఎంపికైన ఉపాధ్యా యులు నియామక పత్రాలు అందుకుని సోమవారం కదిరి పట్టణంలోని వీవర్స్ కాలనీ, మున్సిపల్ పాఠశాలల్లో విధుల్లో చేరారు. నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుకంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున మెగా డిఎస్సీ నిర్వహించి తక్కువ కాలంలో అతిఎక్కువ టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనట ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లకు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన షేక్ రోషన్

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందజేస్తున్న షేక్ రోషన్

యాంటీ కరెప్షన్ క్రైం అండ్ హ్యూమన్ ప్రొటెక్షన్ (ఏసీపీ అండ్ హెచ్‌పీ) రాష్ట్ర అధ్యక్షు లు షేక్ రోషన్ రబ్బాజ్ సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏసీబీ సీఐ హమీద్ ఖాన్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఏసీపీ అండ్ హెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులుగా రోషన్ ఇటీవల ఎంపికైన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో కలెక్టర్, ఎస్పీ, ఏసీబీ సీఐ, ట్రాన్స్‌కో ఎస్ఈలను కలిసి.. యాంటీ కరెప్షన్ గురించి పలు అంశాలు చర్చించారు. అలాగే రేపటి తరం కోసం అవినీతి రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యాలయాల్లో ఏదైనా పని నిమిత్తం అధికారుల నుంచి కానీ, వారి సిబ్బంది నుంచి కానీ ఇబ్బందులకు గురవుతుంటే తమను సంప్రదించాలని (8019944582) ఆయన కోరారు.

## 10 మీటర్ల పిస్టల్ యూత్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన జీషాన్

అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో




10 మీటర్ల పిస్టల్ యూత్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన జీషాన్

16వ సౌత్ జోన్ చాంపి యన్షిప్‌లో భాగంగా కేరళ త్రివేం ద్రంలోని వట్టియూర్కావు షూటింగ్ రేంజ్‌లో నిర్వ హించిన పోటీల్లో అనంతపురంలోని ఆర్యన్ షూటింగ్ అకాడెమీకి చెందిన జీషాన్‌ఖాన్ 10 మీటర్ పిస్టల్ యూత్, సబ్ యూత్ విభాగంలో అర్హత సాధించాడు. 11 నుండి 14 అక్టోబర్ వరకు జరిగిన పోటీలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కోచ్ శ్రీకాంత్ తెలి యచేశారు. ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## నూతన ఉపాధ్యాయులు స్వాగతం పలికిన ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



నూతన ఉపాధ్యాయులకు స్వాగతం తెలియజేస్తున్న ఎస్‌టియు నేతలు

శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ హైస్కూల్‌కు డిఎస్సీ-2025 నూతన టీచర్లు చేరారు. ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు విచ్చేసి, నూతన ఉపాధ్యాయు లకు స్వీట్లు పంచి స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ పరం గా మీకు ఏ అవసరం వచ్చినా ఎస్‌టియు మీకు అందుబాటులో ఉంటూ సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఎస్‌టి యు మిమ్మల్ని సాధారంగా ఆహ్వాని స్తోందని తెలిపి, విద్యార్థుల బం గారు భవిష్యత్ కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. హెచ్‌ఎం డిబిఎస్ ప్రకాష్ రావు నూతన టీచర్ల ఆర్డర్‌లను స్వీకరించి, వారికి తగు దిశానిర్దేశం చేశారు. ప్రకాష్‌రావుకి నూతన టీచర్ల తరఫున ఎస్‌టియు నాయకులు సన్మానం చేయించారు. ఇందులో ఎస్‌టియు నగర నాయకులు ఉపాధ్యాయులు మురళి కృష్ణ, వన్నూరప్ప, బి.సురేష్ కుమార్, నాగభూషణ నాయుడు, మల్లికార్జున, సంజప్ప, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన హామీలే కాదు చెప్పనివి కూడా అమలు చేస్తున్నాం

### -జిఎస్టీ తగ్గింపుకు నాంది పలికిందే చంద్రబాబు -జిఎస్టీ తగ్గింపుపై 'మున్సిపల్', 'కార్మిక' శాఖలో ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ -సూపర్ జిఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమ్మంలో ఎమ్మెల్యే దగ్గుపాటి





జెండా వూపి ర్యాలీ ప్రారంభించి, బైక్‌పై ర్యాలీగా వెలుతున్న ఎమ్మెల్యే, కమిషనర్, ర్యాలీలో పాల్గొన్నా ఆయా శాఖల ఉద్యోగులు

అనంతపురం అక్టోబరు 13 ప్రభాతవార్త

ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా చెప్పనటువంటి మరిన్ని అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నాడు. సోమవారం సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల నుంచి బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్, శ్రీకంఠం సర్కిల్ మీదుగా ఎస్ఎస్‌బిఎన్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యేతో పాటు నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామితో పాటు అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జిఎస్టీ తగ్గుంపుపై ప్రథమంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కీలకంగా వ్యవహారిం చారని, దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నాడు. ఎన్నికల ముందు జిఎస్టీ తగ్గిస్తామని ఎక్కడా హామీ ఇవ్వలే దని, ఈ తగ్గింపు పట్ల ప్రధాని మోడీకి మద్ధతు పలికింది చంద్రబాబునాయుడన్నాడు. ఈ జిఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ంలో రూ.8వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతుందని, గతంలో వున్న నాలుగు స్లాబులను రెండు స్లాబులుగా మార్పు చేసి కేవలం 5,18 స్లాబు లుగా మార్చడం పట్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఊరట లభించిందన్నాడు. దీనివల్ల ఇప్పటికే ఎలక్ట్రానిక్స్, వాహనాలు, వ్యవసా యరంగ పరిక రాలపై భారీగా ధరలు తగ్గాయని, అలాగే వైద్యరంగ, ఇన్సూ రెన్స్‌పై పూర్తిగా జిఎస్టీ నుంచి మినహాయించారన్నాడు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావని, లేబర్ డిసి లక్ష్మీనరసయ్య, ఏసిఎల్ లావణ్య, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాం త్‌నాయక్, ఛాంబర్‌ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రటరీ రంగారెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కారొ ్పరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, బొమ్మినేనిశివ, ఇమామ్ హుసేన్, కార్పొరేటర్లు బాలాంజినేయులు, బాబా, తెలుగుదేశం నాయకులు సాకే లక్ష్మీనరసింహా, సరిపూటి రమణ, సుధాకర్‌యాదవ్, ఫిరోజ్ అహ్మద్, రాజారావు, మహిళా నాయకురాల్లు వద్దే భవాని, రమాదేవితో పాటు గిగ్‌వర్కర్స్,అమెజాన్, ఫ్లిప్కార్ట్, రాపిడో, జొమోటో, సిప్లాన్ తదితర కంపెనీల సిబ్బంది, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు పోతున్నా అక్రమ మద్యంపై చర్యలు తీసుకోరా

### నిబంధనలు ఉల్లంగిస్తున్న మద్యం దుకాణాలు కనిపించవా - నకిలీ మద్యంపై వైసిపి అనంత నేతల ఆగ్రహం - ఎక్సైజ్ డిసి కార్యాలయం ఎదుట ఆందోళన

అనంతపురం సిటీ, అక్టోబర్ 13 ప్రభాతవార్త



ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వైసిపి నేతలు



ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్‌కి వినతిపత్రం అందిస్తున్న వైసిపి నేతలు

విచ్చల విడిగా నకిలీ మద్యం అమ్మకాలు జరుగుతూ ప్రజల ప్రాణాలు హరిస్తున్న ఎక్సైజ్ అధికారులు స్పందించరా అంటూ వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలతోపాటు కూటమి నేతల మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో నగరంలో ఆందోలన నిర్వహించారు. నగరంలోని వైసిపి కార్యాలయం నుంచి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక ్కడ ధర్నా నిర్వహించారు. అయితే కార్యాలయంలో డిప్యూటీ కమిఇమషనర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన వచ్చే వరకు ధర్నా విరమించేది లేదంటూ దాదాపు 2:30 గంటలక ుపైగా ఆందోళన నిర్వహించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి వైసిపి నేతలతో సంప్రదించి మీ డిమాండ్లతోకూడిన వినతిపత్రంను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చినా వైసిపి నేతలు డిప్యూటీ కమిషనర్ వచ్చే వరకు ఆందోళన విరమించమంటూ ఎక్సైజ్ అధికారుల తోపాటు సిఎం, డిప్యూటీ సీఎం వ్యతతిరేకంగా నినాదాలను కొనసాగించారు. ఆందోళన కొనసాగిస్తుండటంతో టూటౌన్ సిఐ శ్రీకాంత్ అక్కడకు చేరుకుని ఆందోళన విరమించాలని సూచించారు. ఒకానొక దశలో వైసిపి శ్రేణులు కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది మధ్య తోపులాట చోటు చేసుకుంది. చివరకు డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య అక్కడకుక రావడంతో ఆయనకు వినతిపత్రం అందించి ఆందోళనలు విరమించారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ..ఒక పరిశ్రమలాగ నకిలీ మద్యాన్ని కూటమి నేతలు తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని విమర్శించారు. నగరంలో సైతం వైన్ షాపుల వద్ద పర్మిట్ రూముల పేరిట నిబంధనలను ఉల్లంగించి పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఎక్సైజ్ అధికారులు పట్టించు కోవడం లేదని విమర్శించారు. నగరంలో పర్మిట్ రూముల ఏర్పాటులో ఇచ్చిన నిబంధనలు ఏమిటి, నేడు వారు ఏర్పాటు చేసి రెట్టింపు స్థాయి గదులను ఏర్పాటు చేస్తున్నారని, మాతోపా పటు వస్తే వాటిని చూపడమే కాకుకండా ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నది చూపిస్తామని డిసికి వారు సవాల్ విసిరారు. విచ్చల విడిగా జరుగుతున్న నకిలీ మద్యం అమ్మకాలతోపాటు నిబంధనలు ఉల్లంగించి ఏర్పాటు చేసిన పర్మిట్ రూమ్‌లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. పబ్లిక్ ప్లేసులతోపాటు, బడి, గుడి ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వైన్ షాపులను, బార్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఏ రీతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారో, మరోమారు ప్రభుత్వమే మద ్యం షాపులను నడపాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైసిపి నేతలు ప్రభుత్వ పెద్దలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## వచ్చే నెల 3నుంచి 'మున్సిపల్' కార్మికులు సమ్మెలోకి

### -సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

అనంతపురం అక్టోబరు 13 ప్రభాతవార్త



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ కార్మికులు

నగర, పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ వచ్చే నెల 3వ తేదీ నుంచి సమ్మెలోకి వెళుతున్నట్లు ఏపిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ పేర్కొన్నాడు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో కమిషనర్ బాలస్వామికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఇప్పటికే పలుమార్లు శాంతియుతంగా నిరసన, ఆందోళనలు చేపట్టి అధికారులు,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపానపోలేదన్నాడు. ఏఐటియుసి అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యలపై పోరాడుతున్నామని పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్లకతప్పదని ఆయన హెచ్చరించాడు. ప్రధానంగా ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపు, 60 ఏళ్లు నిండి చనిపోయిన కార్మికల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, పాఠశాల స్వీపర్లు,వాచ్‌మెన్లను ఫుల్‌టైమ్ వర్క ర్లుగా గుర్తించి కనీస వేతనం అందించాలని, రెగ్యులర్ కార్మికులకు బకాయివున్న డిఏలు, సరెండర్ లీవ్‌ల ఎన్‌క్యాష్‌మెంట్ విడుదల చేయాలని, 12వ పిఆర్‌సి వేసేలోపు 30శాతం ఐఆర్ ఇవ్వాలన్న డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించాడు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్, నాయకులు నాయుడు, శివకృష్ణ, ప్రసాద్, రఫీ, ఎర్రప్ప, తిరుమలయ్య, శ్రీరాములు, నాగభూషణ,శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## .ప్రభుత్వ ఆసుపత్రిని 12వందల పడకల ఆసుపత్రిగా మారుస్తాం

### - సామాన్యులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే లక్ష్యం

### - 20మందికి రూ.22లక్షలు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అక్టోబరు13 ప్రభాతవార్త



చెక్కుల అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 12వందల పడకల ఆసుపత్రిగా మారుస్తామని, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నాడు. సోమవారం అర్బన్ టిడిపి క్యాంపు కార్యాలయంలో 20మందికి 22లక్షల 17వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత విస్తృతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అత్యవసర పరిస్థితుల్లో, ఎన్టీఆర్ వైద్యసేవలు అందనివారు ప్రవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 560 పడకలు మాత్రమే వున్నాని, వీటిని12వందల పడకలుగా మార్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాడు. ఇప్పటికే డిపిఆర్‌లు ప్రభుత్వానికి అందించామని, సామాన్య, మధ్యతరగతి కుటుం బాలకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్యం అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి ంచాడు. ఈ సందర్భంగా చెక్కు లు తీసుకున్న లబ్ధిదారులు ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుల అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## పశువుల మేతపై అటవీశాఖ అధికారుల ఆంక్షలు

### ః- అటవీశాఖ అధికారుల దెబ్బకు కబేళాలకు గోవులు

### ః- పశువుల కాపర్లపై భౌతికదాడులు

ఆత్మకూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త



పంపనూరు అడవిలో మేత మేస్తున్న పశువులు ( ఫైల్ ఫోటో)

గ్రామీణ ప్రాంతాలల్లో పూర్వం తరతరాలుగా కుటుంబ పోషణకు ప్రజలు పాడి పశువులు,గొర్రెలు పెంచుకొని జీవనం సాగించడం ఆనవాయితీగా వస్తుంది.ముఖ్యంగా హిందువులు గోవులను దైవంగా భావించి పూజించడం తెలిసిందే.అయితే అటవీశాఖ సిబ్బంది మాత్రం అడవిలో గోవులు కనపడితే చాలు కాపర్లపై కర్ర,పైపులతో భౌతిక దాడులు చేస్తూ భయోందళనకు గురి చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో గల కొన్ని కుటుంబాలు ఆవులు,గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తూ న్నారు.దీంతో గ్రామానికి సమీపంలో గల అడవిలోకి పశువులను మేత కోసం తీసుకొని వెళ్లటం అనవాయితీగా జరుగుతుంది.అయితే నగర పార్కు అభివృద్ధి ముసుగులో కొందరు అటవీ సిబ్బంది ఇకపై అడవుల్లో పశువులను మేపరాదంటూ ఆంక్షలు విధించి పశువులను కట్టడి చేస్తూ,కాపర్లుపై యదేచ్చగా భౌతిక దాడులకు పాల్పడడం నిత్యకృత్యమైదని పలువురు పశువుల కాపర్లు ఆవేదన వ్యక్తపరిచారు.దీంతో పలువురు పశువులను కబేళాలకు తరలించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు.అడవిలో ఉన్న నీటి గుంటల్లో కూడా పశువులను నీరు త్రాగడా నికి వెళ్లితే అటవీ సిబ్బంది ఇదే అదనుగా భావించి కాపర్లుపై క్రూ రంగా వ్యవరిస్తూ దాడులకు దిగడమే కాక కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కాపర్లు కన్నీరు మున్నీరుగా విలిపిస్తున్నారు.

ప్రతి పొట్టేళ్ల వసూళ్ళు ః- ప్రతి ఏడాది మాల పౌర్ణమి (మాలపున్ణం) వచ్చింటే అటవీశాఖ సిబ్బంది తమ అధికారులు చెప్పారంటూ ప్రతి గొర్రెల మంద దగ్గరకు వచ్చి కాప ర్లును బయపెట్టి రెండు, మూడు పొట్టేలును వసూళ్ల చేసుకొని వెలుతుంటారని విమర్శలు లేకపోలేదు.అడవులు పెంపకంలో ప్రజల భాగస్వామ్యం చేసుకొని అడవి అభివృద్ధి చేయాల్సిన అటవీశాఖ అధికారులు,సిబ్బంది సామాన్య కాపర్లుపై దాడులకు దిగడం ఎంత వరకు సమంజసమని స్థానిక గ్రామస్థులు బహిరంగంగా విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా పంపనూరు అటవీశాఖ సిబ్బంది పశువులు,గొర్రెల కాపరులపై దాడులు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.లేకుంటే పాడి పశువులు,గొర్రెలు పెంచుకొని జీవనం సాగించే కుటుంబాలు జీవనం కోసం వలసలు వెళ్లాల్సి వుంటుందని పశువుల కాపరుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంపరిచారు.

## ఉపాధి పనుల్లో మరింత పురోగతి తీసుకోవాలిప్లాంటేషన్ యాక్టివిటీలు విస్తృతంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



వీడియో కాన్ఫరెన్స్ ల మాట్లాడుతు న్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 13 ప్రభాతవార్త ఉపాధి పనుల్లో మరింత పురోగతి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఉపాధి హామీ పథకం, సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్, పెన్షన్ల పంపిణీ, ఈపంట నమోదు, ఏపీఎంఐపి, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీ ల్దార్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిష నర్లు, ఇతర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మ్యాన్ డేస్ మరింత పెరగాలన్నారు. ప్రస్తుతం కూలీల వేజ్ రేట్ 282 రూపాయలుగా ఉందని, దానిని 285 రూపాయలకు పెంచాలని, ఉపాధి పనుల్లో కూలీలతో మరో గంటసేపు ఎక్కువ పని చేయించి యావరేజ్ వేజ్ ను పెంచేలా చూడాలన్నారు. ఈ విషయంలో వెనుకబడిన ఉరవకొండ, కూడేరు, నార్పల తదితర మండలాల్లో పురోగతి వచ్చేలా కూలీలకు అవగాహన కల్పించాలని, ఏపీడీలు ఆయా మండలాలకు వెళ్లి అధికారులతో పనిచేయించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ రెండు వందల మొక్కలు నాటేలా చూడాలన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా ఈ వారం కొన్ని కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని, స్వదేశీ ప్రాజెక్టు ఎగ్జిబిషన్స్, ఇతర కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం సిద్ధం చేసుకుని డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. వికలాంగుల పెన్షన్ల పునఃపరిశీలనకు సంబంధించి ఏర్పాటు చేసిన టీమ్లతో పెన్షనర్ల మ్యాపింగ్ పూర్తి కావడం జరుగగా, ఏ రోజు, ఎవరు, ఎక్కడికి వెళ్లాలి అనేది క్షేత్రస్థాయి లో స్థానికంగా ఉన్నవారికి సమాచారం అందజేయాలని, ఎంపీడీవోలు, వెలుగు ఏపీఎంలను ఆదేశించారు. వ్యవసాయ శాఖ పరిధిలో ఈ పంట నమోదుకు సంబంధించి కంబదూరు, శెట్టూరు, బ్రహ్మసముద్రం, యల్లనూరు, తదితర మండలాలు వెనుకబడి ఉన్నాయని, వచ్చే నాలుగైదు రోజుల్లో 100 శాతం ఈ పంటనమోదు పూర్తి చేయాలని, ఎక్కడా పెండింగ్ ఉండడానికి వీలులేదని, ఇందుకు సంబంధించి మండల వ్యవసాయ అధికారులకు ఆయా మండలాల తహసీల్దారులు తగిన సహకారం అందించాలన్నారు. ఏపీఎంఐపీ పరిధిలో క్షేత్రస్థాయిలో డ్రిప్ మంజూరు కోసం రైతుల నుంచి పెండింగ్ ఉన్న నాన్ సబ్సిడీని కట్టించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏ హాస్టల్లోనూ శుభ్రత లేకుండా ఉండరాదని, ఇందుకు సంబంధించి హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని, ఈ విషయంలో ఈఓపిఆర్డిలు, పంచాయతీ సెక్రెటరీలు సోషల్ వెల్ఫేర్ అధికారులకు సహకారం అందించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆయా హాస్టల్ లలో వాటర్ శాంపిల్ టెస్టింగ్స్ 15 రోజులకు ఒకసారి చేయించాలని, ఎం.ఎల్.హెచ్.పిలు తనిఖీ చేయాలని, ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు నిత్యం మానిటర్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహే శ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివ శంకర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా ఉంటాం మాజీ మంత్రి సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త బుక్కరాయసముద్రం మండలం చెదల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్త వన్నూరప్పను అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వీధింపులకు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులు మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ సోమవారం కలిశారు. తన భర్త వన్నూరప్పు పై ఎలాంటి తప్పు లేకపోయినా అక్రమ కేసులు పెట్టి పదే పదే పోలీస్ స్టేషన్ కు రావాలని బెదిరిస్తున్నారని ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు. భయంతో వన్నూరప్ప గ్రామం వదిలి వెళ్లాల్సి వచ్చిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ వెంటనే బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషను కి వెళ్లి విషయాన్ని వివరించారు. టిడిపి నేతలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు .ఏదైనా ఉంటే చట్ట పరంగా వ్యవహరించాలని ఎటువంటి వ్యక్తిగత అభియోగాల కోసం ఇలాంటి వేధింపులు ఉంటే ఆచరణలు ఆపాలని పోలీసులను కోరారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. జడ్పిటిసిలు. సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువలో వ్యక్తి గల్లంతు

ఆత్మకూరు ఆక్టోబర్ 13 ప్రభాతవార్త



హంద్రీనీవా కాలువలో గల్లంతైన వ్యక్తి నాగభూషణం ( ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని పంపనూరు సమీపాన గల హంద్రీనీవా కాలువలో కురుగుంటకు గ్రామానికి చెందిన నాగభూషణ అనే వ్యక్తి గల్లంతయ్యాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సోమవారం నాగభూషణం జీడిపల్లి గ్రామంలో తమ బంధువుల కర్మకాండ దినంనకు వెళ్ళొస్తూ పంప నూరు కాలువలో స్నానం చేసేందుకు కాలువలోకి దిగడంతో నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయాడని తెలిపారు.కాలువలో గల్లంతైన వ్యక్తి కోసం పోలీసులు,బంధువులు గాలింపు చర్యలు చేపట్టామని తెలియజేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## ప్రజాసంక్షేమం పట్టణాభివృద్దే ఎమ్మెల్యే గుమ్మనూరు లక్ష్యం

### - గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్

### - బోర్ మరమ్మత్తు పనులు పూర్తి.. త్రాగునీటి సమస్యకు పరిష్కారం

పామిడి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



బోర్‌కు మరమ్మత్తు పనులు చేస్తున్న దృశ్యం.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్దిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎనలేని కృషి చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణాభివృద్ధికి పాటుపడుతున్నారని గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పరిదిలోని 16వ వార్డులో గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్ సంబందిత అధికారుల సమన్వయంతో సోమవారం బోర్ మరమ్మత్తు పనులను పూర్తి చేయిచటంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి ట్యాంకుకు నీటి పంపింగ్ చేసే బోర్ పని చేయకపోవటంతో నీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బందులకు గురవుతున్నామని అక్కడి ప్రజలు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌కు స్థానికులు విన్నవించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా కొట్టం మాలిక్ మాట్లాడుతూ ప్రజాప్రయోజనాలే మాకు ముఖ్యం అన్నారు. గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూనే పట్టణాన్ని అభివృద్ధి బాటలో నిడిపిస్తామని తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు లబ్ధి

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో మూడవరోజు ఎమ్మెల్యే పర్యటన

హిందూపురం టౌన్ అక్టోబర్ 13 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో సామాన్య ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభిప్రా యపడ్డారు. సోమవారం నియోజకవర్గంలోని మూడవరోజు పర్యటనలో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడలిలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పేరుతో ర్యాలీ నిర్వహిఒచారు ఈ ర్యాలీలో ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని పలు దుకాణాలకు వెళ్లి స్వయంగా రేట్లు తగ్గింపు పై అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కిరాణా సరుకుల నుండి మెడిసన్ వరకు అన్నిటిపై జిఎస్టి తగ్గిందని దీంతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మూడవ రోజు పర్యట నలో భాగంగా హిందూపురం మండలం కిరికెర బసవన్న పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 64.70 లక్షల రూపాయలతో నిర్మించిన తరగతి గదుల ను ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రారంభిం చారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో బసవన్న పల్లి నుండి భరత్ నగర్ వరకు కోటి రూపాయల నిధులతో నిర్మించిన బి,టి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభిం చారు. పట్టణంలోని కస్తూ_రి బా గాంధీ బాలికల పాఠశాలలో జూనియర్ కళాశాల గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కెరికెర పర్యటనలో భాగంగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది ఎమ్మెల్యే అభిమానులు నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఫ్లకార్డులతో ఎమ్మెల్యే కాన్వాయ్ ను అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యే బాలకృష్ణ కిందకు దిగి అభివృద్ధి జరుగుతోంది కదా మంత్రి పదవి ఎందుకు అంటూ నవ్వుతూ సమాధానం ఇచ్చారు. అవసరమైనప్పుడు మంత్రి పదవి వస్తుందంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు

# జీఎస్టీ సంస్కరణల వల్ల కోట్లాది మందిపేదలకు ఉపయోగం

## రాయదుర్గం ర్యాలీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం అక్టోబర్ 13ప్రభాతవార్త

కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ద్వారా కోట్లాదిమందికి లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... జీఎస్టీ సంస్కరణల ద్వారా ఏటా దేశంలోని ప్రజానీకానికి సుమారు రూ.2 లక్షల కోట్ల సొమ్ము ఆదా అవుతోందని వివరించారు. ఈ విషయాన్ని అన్ని వర్గాలకు తెలియజేయవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, అట్లాగే వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ పార్టీల కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, రైతులు, ముఖ్యంగా మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. రాయదుర్గం నియోజక వర్గంలో ఇప్పటికే "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అంశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు మూడు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ కూడా ఇటీవలే రాయ దుర్గం వచ్చి అవగాహన కల్పిం చారన్నారు. ఈనెల 16న కర్నూలులో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరుతో గొప్ప బహిరంగ సభను నిర్వ హించబోతున్నామన్నారు. అందులో స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొనబోతున్నారనీ తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు ఉపయో గించే నిత్యవసర వస్తువులతో పాటు తినుబండారాలు, టీవీలు, ఫ్రిడ్జ్, కార్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ వస్తువులు, వ్యవసాయ పరికరాలు తదితరాలు తగ్గింపు ధరలకే ప్రజలకు అందుబా టులోకి వచ్చాయన్నారు. సాధారణంగా ఎప్పుడు పెరిగే రేట్లు ఈసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో తగ్గడం ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజ నకరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నందున వాటిని భారీ ఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల వెంకటేశులు, పురుషోత్తం, బండి భారతి, పూజారి తిప్పయ్య, వై.వెంకటేశులు, నాయకులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం తయారి పై వైఎస్సార్సీపీ నేతల ధర్నా

## సూత్రధారులు, పాత్రధారులు టిడిపి నాయకులే - బాధ్యుల పై చర్యలు తీసుకోవాలంటూ ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

నకిలీ మద్యం తయారీ వల్ల సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న కూటమిప్రభుత్వం నాయకుల పైతక్షణ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ తోపాటు శింగనమల నియో జకవర్గం నుండి వంద లాది మంది వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్ల డుతూ కూటమి నాయకులే అక్రమ మద్యం తయారీలో పాలు పంచుకుంటున్నారని దానిని దాచిపెట్టడానికి డ్రామా లు ఆడుతున్నారని ఆయన విమర్శించారు.

ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం ఒక ప్రాంతా నికే పరిమితం కాలేదు. పద్దతిగా వ్యవస్థీకృతంగా మాఫియాలో ఉన్న వారం తా టిడిపి నాయకులే అని పేర్కొన్నారు. చంద్ర బాబునాయుడు ముఖ్య మం త్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గత ప్రభుత్వ మద్యం విధానాల న్నిటిన్నింటినీ రద్దుచేసి మద్యం షాపులన్నిటినీ తన మాఫియాకు అప్పగించారన్నారు. షాపులన్నింటినీ తన ముఠాలకు ఇచ్చి పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇచ్చారు. చివరికి బెల్టుషాపు లనూ మద్యం మాఫియా చేతుల్లో పెట్టారు. నకిలీ మద్యం వాళ్లే తయారుచేసి తమ షాపుల ద్వారా అమ్మిస్తున్నారు. ఇదే ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మం డల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మ, బొమ్మల శ్రీరామి రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, అంకె ముసలన్న, బిసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ, మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య, మిద్దె కుళ్ళాయప్ప, శ్రీనివాసురెడ్డి, బండ్లపల్లి ప్రతా ప్‌రెడ్డి, పూల నారాయణ స్వామి, అన్నేరి ఆదినారాయణ, బుల్లే రాజా, పెద్దకొండయ్య రోటరీపురం నాగ, నాగ రాజు, వడ్డె సత్తి, తోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితిరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ఎక్సైజ్ అదికారులకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి శైలజనాథ్



ధర్నాలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

# పాపంపేట బాధితుల పక్షాన చట్టబద్ధంగా పోరాడతాం

## వారంలోపు అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాల్సిందే.లేదంటే రిజిస్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం - పాపంపేట పరిరక్షణ సమిత్తి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ - మద్దతుగా నిలిచిన రాప్తాడు మాజీఎమ్మెల్యే, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

కబ్జాదారుల నుంచి పాపంపేటను కాపాడుకుందాం అని రాప్తాడుమాజీఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. పాపంపేట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బాధితులు సోమవారం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. బాధితులకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిమాట్లాడు తూ కబ్జాదారులు ఎమ్మెల్యే పరిటాల సునీత బంధువులే. పాపంపేట పొలం శ్రోత్రియం భూములకు సంబంధం చిరాచూరి వెంకటరమణశాస్త్రి, రాచూరి సుబ్రమణ్యం శాస్త్రి కుటుంబాలకు ఏమాత్రం సంబంధం లేదన్నారు. వారి వద్ద ఎలాంటినెల్లూరుసెటిల్‌మెంట్ పట్టాలూ లేవన్నారు. అయినా వారి వారసులతో జిపిఎచేయించుకుని భూముల్లోకి వస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేలాది కోట్లరూపా యల వసూళ్లకు తెగబడేందుకు ప్రణాళిక రచించారు. నెల్లూరు సెటిల్ మెంట్ పట్టాలుపొంది, ఆతర్వాత రిజిస్ట్రేషన్లు చేసుకున్నవారే. కొనుగోలు దారులు బ్యాంకుల్లో కుదవ పెట్టి రుణాలు పొంది ఇళ్లుకూడా కట్టుకున్నారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉంటేనే బ్యాంకులు రుణాలు ఇస్తాయి. అలాంటి భూములను ఎలాతప్పుడు రిజిస్టర్లుచేస్తారు. ఎమ్మెల్యే పరిటాల సునీతఅండతోనే కబ్జాదారులు పాపంపేట భూములపై పడ్డారు. శ్రోత్రియం భూముల యజమానులతో సునిత బంధువులు జీపీఏచేయించు కున్నారు. ఖాళీస్థలా లుఎక్కడుంటే అక్కడ వాలిపోతున్నారు. ఇప్పటికే 300 ఎకరాల దాకా జిపిఎచేసుకు న్నారు. గ్రామాలు, కాలనీలు ఖాళీ చేయించేలా ఈ ప్రాంతవాసులను భయభ్రాం తులకు గురిచేస్తున్నారు. వీరిదెబ్బకు 10వేల కుటుంబాలు బిక్కుబిక్కు మం టున్నాయి. వారంలోపు అక్రమరిజిస్ట్రేషన్లు రద్దు చేయాల్సిందే. లేదంటే బాధితులతో కలిసి రిజిస్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. చట్టపరంగా పోరాడి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్ర మంలో పాపంపేట పరిరక్షణ సమితి నాయకులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






సేవ్ పాపంపేట నినాదంతో ర్యాలీగా వెళుతున్న దృశ్యం



కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

# జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మోర్య భరద్వాజ్

పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబర్ 13, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో మోర్య భరద్వాజ్ బాధ్యతలు స్వీకరిఒచారు. ఛాంబర్ లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీస్సు లు అందుకున్నారు. అంతకు ముందుగా ఆయన స్థానిక కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జిల్లా కలెక్టర్ నూతన జేసీగా బాధ్య తలు స్వీకరించిన మోర్య భరద్వాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సూచనలు సలహాలు మేరకు జిల్లా అభివృద్ధికి పాటు పడతామని ఈ సందర్భంగా జెసి తెలియ జేశారు. గతంలో ఇక్కడ జేసీగా పనిచేస్తున్న అభిషేక్ కుమార్ ను ఏపీ మారిటైమ్ బోర్డు సీఈవోగా మరియు వీసి అండ్ ఎండి, ఏపీ మారిటైమ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మె ంట్ కార్పొరేషన్ కు ప్రభుత్వం బదిలీ చేసింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జెసి కర్నూలులో జరుగునున్న ప్రధానమంత్రి పర్యటనను పురస్కరించుకొనివిధుల నిమిత్తం కర్నూలుకు బయలుదేరి వెళ్లారు.



జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు మొక్కను అందిస్తున్న జెసి మోర్య భరద్వాజ్



జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరి స్తున్న మోర్య భరద్వాజ్

# విభిన్న ప్రతిభావంతుల సంక్షే మానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్




విభిన్న ప్రతిభావంతులకు లాప్టాప్ లు అందజేస్తున్న కలెక్టర్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యుము)అక్టోబర్ 13 ప్రభాతవార్త:

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఇందు లో భాగంగా వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్ర మంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో డిగ్రీ , బిటెక్ ఉన్నత చదువు చదువుకొనే ఇద్దరు విభిన్న పతిభా వంతులకు 2 లాప్ టాప్‌లు, 10 మంది బధిరులకు 10 టచ్ ఫోన్‌లు, ఒక దివ్యాంగురాలికి వీల్ చైర్ లను కలెక్టరు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పరికరాలను ఉపయోగించుకొని వారు మరింత ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ, విభిన్న పతిభావంతులు మరియు వయోవృదుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు, జిల్లామేనేజరు జి.అర్చన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల మెరుగుకు కూటమి ప్రభుత్వం కృషి

డి.హిరెహాళ్ అక్టోబరు 13 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల వ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం డి. హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన 2025 మెగా డీఎస్సీ ద్వారా నియమితులైన నూతన ఉపాధ్యాయుల పరిచయ వేదికలో ఎమ్మెల్యే కాలవ ఎంపీడీవో దాస్ నాయక్, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఆయన ముందుగా మెగా డీఎస్సీ ద్వారా రాయదుర్గం నియో జకవర్గంలో ఎక్కువ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయడానికి సహకరిం చిన మంత్రి నారా లోకేష్, కలెక్టర్ ఆనంద్, జిల్లా విద్యశాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి కాలవ మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా రాయదుర్గం నియోజక వర్గానికి అత్యధిక సంఖ్యలో నూతన ఉపాధ్యాయులు రావడం జరిగిందన్నారు. ఇక్కడి సామాజిక పరిస్థితులు, వెనుకబాటుతనాన్ని, టీచర్ల నియామక అవసరాన్ని పదేపదే విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతా ధికారులకు వివరిం చానన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన నాడు నియో జకవ ర్గంలో కేవలం 315 ఉపాధ్యాయ ఖాళీలు ఉండేవన్నారు. తర్వాత జరిగిన బదిలీల కౌన్సిలింగ్లో మరింత మంది బదిలీ కావడంతో ఆ సంఖ్య 491కి పెరిగిందనీ వెల్లడించారు. తాజా డీఎస్సీ ద్వారా 247 ఖాళీలు భర్తీ చేసినప్ప టికీ మరో 244 పోస్టులు ఖాళీగానే ఉన్నాయని తెలియచేశారు. ఉమ్మడి అనంతపూరం జిల్లాలో 755 పోస్టులు భర్తీ చేస్తే దాంట్లో 247 ఉపాధ్యాయ నియామకాలు ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలో జరగడం చాలా ఆనంది ంచదగ్గ విషయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. పేద పిల్లలకు మంచి జరగాలని ఏ విధంగా కూటమి ప్రభుత్వం ఆశిస్తుందో ఆ మార్గం సుగమం కావడానికి అవకాశం లభించిందన్నారు. మిగిలిన ఖాళీల విషయా న్ని కూడా జిల్లా కలెక్టర్ తో మాట్లాడినప్పుడు వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఇక్కడికి మరికొందరిని పంపటానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారన్నారు. 2026 జనవరిలో కొత్త డీఎస్సీ నియామకా లకు ప్రభుత్వం సమాయ త్తమవుతున్న తరుణంలో వచ్చే సంవత్సరం నాటికి మిగతా 244 ఖాళీలు భర్తీ అవుతాయని ఆశిస్తున్నా న్నారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఉపాధ్యా యులు వారి విధుల్లో గొప్పగా రాణిస్తూ విద్యాభివృద్ధికి, విలువల పెంపునకు కృషి చేస్తూ ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తారని ఆశిస్తున్నా నన్నారు. ఉపాధ్యాయుల నియామకంలో ప్రాధాన్యతనిస్తూ సహకరించిన వారందరికీ ఎమ్మెల్యే కాలవ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. డి.హిరెహాళ్ మండలంకు మెగాడిఎస్సి ద్వారా 27 మంది నూతన ఉపాధ్యాయులు నియమితులు కావడం జరిగిందని ఎంఈఓ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగప్ప, ఎంపీటీసీ గంగాధర, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంతరెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు, సీనియర్ తెదేపా నాయకులు పెద్దమడి ఆనందరెడ్డి, రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ దొడగట్టా రామంజనేయులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నూతన ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కాలవ



మురడి ఉన్నత పాఠశాలలో విద్యా ర్థినిలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే కాలవ

# శాశ్వతంగా గుర్తుండేలా ఆలయ అభివృద్ధి పనులు

## - గ్రామ ప్రజల సహకారం మర్చిపోలేనిది - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి పనులు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు అందించిన సహకారం మర్చిపోలేనిదన్నారు. సోమవారం ఆలయ ఆవరణంలో ఆలయ అధికారులు, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. దేవాలయం ముందు భాగాన ఉన్న షాపులను తొలగిస్తామన్నప్పుడు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 27 రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఆలయంలో మాడ వీధులను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 29,30,31 తేదీల్లో ప్రధాన కలశ ప్రతిష్ట వైభవంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మూడు రోజులు నిష్టతో కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోయేలా కృషి చేస్తామన్నారు. అంతకుము ందు ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిఒచారు. అనంతరం కలశ ప్రతిష్టకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారా యణస్వామి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, ఆలయ ఈఓ విజయ రాజు, ఆలయ అనువంశక ధర్మకర్త సుగుణమ్మ, నాయకులు తలారి మస్తానప్ప, బండారు ఆనంద్, మున్సిపల్ కౌన్సెల్ సభ్యులు, న్యాయవాది బిఎస్ కృ ష్ణారెడ్డి, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, ధోనిముక్కల సర్పంచు శ్రీరాములు, జనసేన పార్టీ నాయకులు బం డిశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# లేపాక్షిలో నేలకొరుగుతున్న చింత చెట్లు

## - ఫలవృక్షాలు తొలగించేందుకు అటవీశాఖ అధికారుల అనుమతులు - ప్రభుత్వ నియమ నిబంధనలు గాలికి

లేపాక్షి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి సమీపంలో జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఫలాన్ని ఇచ్చే చింత చెట్లను రియల్టర్లు పట్టపగలే అడ్డంగా కోసి వేస్తున్నారు. అటవీశాఖ అధికారు లు చెట్లను పరిశీలించి తొలగించేం దుకు అనుమతులు ఇవ్వాల్సి ఉండగా రియల్టర్ల ఒత్తిళ్లతో కార్యాలయాల్లోనే అనుమతులు ఇవ్వడం జరుగుతోంది. మండల పరిధిలో ఇప్పటికే పలు గ్రామాల్లో చింత తోపులను నరికి వేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా అటవీ శాఖ అధికారుల అనుమతితోనే జరుగుతున్నాయి. ఒక చెట్టును నరికితే పలు మొక్కలు నాటాలని నిబంధనలు ఉన్నా గతంలో నరికి వేసిన చెట్ల స్థానంలో ఒక మొక్కను కూడా నాటిన పాపాన పోలేదని పలు విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. లేపాక్షిలో సోమవారం పట్టపగలే చింత చెట్లను నరుకుతుండడంతో ప్రకృతి ప్రేమికులు ముక్కున వేలేసుకుని ఆశ్చర్యపోతున్నారు. చెట్లు నరికే వారిని అడిగితే తాము అటవీ శాఖ అధికారుల నుండి అనుమతులు తెచ్చుకొని కొడుతున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటకైనా అటవీశాఖ అధికారులు చింత చెట్ల కోతను ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం మొక్కలు నాటి సంరక్షిం చాలని పలు నియమ నిబంధనలు అమలు చేస్తున్నా వాటిని తుంగలో తొక్కి చెట్లను కోసేందుకు అనుమతులు మంజూరు చేస్తున్నారు. ఇలాంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.



చింతచెట్లను నరికివేసిన దృశ్యం



ట్రాక్టర్‌లో లోడు చేసుకుని వెళుతున్న దృశ్యం



నేలపాలైన చింతఫలం

# ఏడేళ్ల తర్వాత పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు

## -అంకితభావంతో విద్యాబోధన చేసి పేరుప్రతిష్టలు తీసుకురాండి -పలు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులకు ఆల్‌దిబెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అక్టోబరు13 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు వచ్చారని, అంకితభావంతో విద్యా బోధన చేసి ప్రభుత్వానికి, ఇటు పిల్లల తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చాడు. సోమవారం మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించి ఆయా పాఠశాలల్లో విధులకు కొత్తగా చేరిన ప్రథమ రోజును పురస్కరించుకుని పలు పాఠశాలలకు వెళ్లి నూతన ఉపాధ్యాయులను ఆప్యాయంగా పకలరిస్తూ ఆల్‌దిబెస్ట్ చెప్పి ఎమ్మెల్యే సత్కరించి అభినందించాడు. నగరంలోని పొట్టిశ్రీరాములు ఉన్నతపాఠశాల, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉన్నత పాఠశాలలకు వెళ్లి నూతన ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 తర్వాత ఒక్క డిఎస్సీకూడా నిర్వహించలేదని, 2019లో గత వైసిపి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తానని చెప్పి మాటతప్పారన్నాడు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి సంతకం డిఎస్సీపై చేశారని, కేవలం 5 నెలల్లో పూర్తిచేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లకే దుక్కుతుందన్నాడు. రానున్న రోజుల్లో మరిన్ని డిఎస్సీలు నిర్వహించి ఉపా ధ్యాయ పోస్టులను భర్తీ చేయ డానికి కూటిమి ప్రభుత్వం చిత్తశు ద్ధితో వుందన్నాడు. ఇప్ప టికే రూ.10లక్షల కోట్లు పెట్టు బడు లు తీసుకొచ్చారని, 10లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించ బడుతాయ న్నాడు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బి.బాల స్వామి, ఎంఈఓ వెంకటస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఆల్‌దిబెస్ట్ చెపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, కమిషనర్ బాలస్వామిలు

# నిరక్షరాస్యత ఆసరా చేసుకున్న యానిమేటర్

## మహిళా సంఘాల్లో రూ.4 లక్షల స్వాహ - న్యాయం చేయాలని సభ్యులు తాసిల్దార్,పోలీసులకు వినతి

రొళ్ల అక్టోబర్ 13 ప్రభాతవార్త:

మహిళా సాధికారత కోసం స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వం పలు రకాల రుణాలను అందిస్తోంది. సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్నారు. సంఘాల సభ్యుల నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు సంఘాల యానిమేటర్లు మహిళలు చెల్లించిన రుణం సొమ్మును కాజేస్తున్నారు. ఇటీవల ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రొళ్ల మండలం గిడ్డ బొమ్మనహల్లి గ్రామం ధనలక్ష్మి, జీకే మారుతి మహిళా సంఘాల యానిమేటర్ తిమ్మరాజు సుమారు రూ.4 లక్షల వరకు సభ్యులకు తెలియకుండా నగదు స్వాహా చేసినట్లు సంఘాల సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు వారు తాసిల్దార్ పోలీసులకు వినతి అందించారు. మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాల నుంచి జీకే మారుతి, ధనలక్ష్మి సంఘాలకు యానిమేటర్ గా తిమ్మరాజు కొనసాగుతూ వచ్చాడని లోన్లు మంజూరైన సమయంలో తిమ్మరాజు లోన్లు మంజూరైనాయని సభ్యులకు చెప్పగా సభ్యులు ఎవరు లోన్లు తీసుకునేందుకు ముందుకు రాకపోవడంతో సంఘం సభ్యులతో మాట్లాడి మంజూరైన లోన్ ను నేనే తీసుకొని వడ్డీతో సహా చెల్లిస్తానని సంఘం సభ్యులతో యానిమేటర్ చెప్పాడు. సంఘం సభ్యులు సుముఖంగా ఒప్పుకున్నట్లు చెప్పారు. సభ్యులు గంగమ్మ, లక్ష్మమ్మ, లక్ష్మమ్మ, బొమ్మలింగమ్మ, తదితర సభ్యుల పేర్ల మీదుగా రుణాలు తీసుకొని రెండు సంవత్సరాలు గడిచిన కట్టలేదన్నారు. దీనిపై మహిళా సంఘాల సభ్యులు లోన్ ఎంత తీసుకున్నారు.. ఎంత బ్యాంకుకు చెల్లించారని యాని మేటర్ తిమ్మరాజును ప్రశ్నించగా వారిపైనే దౌర్జన్యానికి ఎగబడి దబాయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇంక చేసేది లేక ఏపిఎం, సీసీలకు మహిళా సంఘాల సభ్యులు ఫిర్యాదు చేయగా ఏపీఎం అధికారి దీనిపై దర్యాప్తు చేసి రూ.4 లక్షల వరకు అప్పు ఉన్నట్లు సభ్యుల ఏపిఎం చెప్పారు. అనంతరం యాని మేటర్ తిమ్మరాజును విచారణ చేయగా రూ.3లక్షలు బ్యాంక్ రుణం తీసుకొని వాడుకున్నట్లు పేర్కొన్నాడు. అసలు వడ్డీతో సహా తిరిగి బ్యాంకుకు చెల్లిస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇంత వరకు చెల్లించలేదని తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యా లయం ముందు నిరసన వ్యక్తం చేసి తాసిల్దార్ షేక్షావలి, ఏఎస్ఐ హిదియ తూల్ల లకు వినతి అందించారు. దీనిపై పూర్తి విచారణ జరిపిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అంశాలు ఉన్నాయని సభ్యులు పేర్కొన్నారు.



తాసిల్దార్ ఏఎస్ఐ లకు వినతి అందిస్తున్న సభ్యులు